ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం

వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

బులెటిన్ నెం. XXXVI/01/2025

రాష్ట్ర రైతాంగానికి

# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

తేది: 04.01.2025 (శనివారం) నుండి 08.01.2025 (బుధవారం) వరకు

గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

**గత మూడు రోజుల వాతావరణం:**

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో వాతావరణం పొడిగా ఉంది. పగటి ఉష్ణోగ్రతలు 28 నుండి 34 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 10 నుండి 20 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణ విశ్లేషణ (ఈరోజు మధ్యాహ్నం 1300 గంటల ఆధారంగా):**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో వాతావరణం ప్రధానంగా పొడిగా ఉండవచ్చును. పగటి ఉష్ణోగ్రతలు 28 నుండి 32 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 08 నుండి 18 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- **ఒకే వరి పంట పండించే భూముల్లో ప్రతి మూడు పైర్లకు ఒకసారి లేనిచో ప్రతీ యాసంగిలో ఆఖరి దుమ్ములో ఎకరాకు 20కిలోల జింకు సల్ఫేట్ వేయాలి.**
- డిసెంబర్ నెలలో ప్రత్తి పంటను తీసివేసి నీటి వసతి ఉన్న చోట రెండవ పంటగా నువ్వులు, పొద్దుతిరుగుడు, మొక్కజొన్న లేదా కూరగాయ లాంటి పంటలను సాగు చేయాలి.
- ష్రెడ్డర్ పరికరాన్ని ఉపయోగించి ప్రత్తి మోదులను చిన్న చిన్న ముక్కలుగా చేసినట్లయితే తొందరగా నేలలో కలిసిపోతాయి.
- భాస్వరం రసాయనిక ఎరువును విత్తే సమయంలో మాత్రమె వేసుకోవాలి. నూనె గింజల పంటలలో భాస్వరంను సింగల్ సూపర్ పాస్ఫేట్ రూపంలో వేసుకోవడం వలన భాస్వరం తో పాటుగా కాల్సియం మరియు గంధకం పోషకాలు లభ్యంకావడం వలన గింజలో నూనె శాతం మరియు గింజ బరువు పెరిగి అధిక దిగుబడులు పొందవచ్చును.

వరి

- తెలంగాణా జిల్లాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు చాలా ప్రాంతాలలో 15డిగ్రీల కంటే తక్కువగా నమోదవుతున్నాయి. యాసంగిలో చలి ప్రభావం నుండి నారు మడులలో నారు ఎదగక పోవటం, ఆకులు పసుపు మరియు ఎరుపు రంగులోకి మారి కొన్నిసార్లు నారు చనిపోవటం వంటి వాటిపై రైతులు చేపట్టవలసిన రక్షణ చర్యలు:
    - నారుమళ్ళపై ఇనుప చువ్వలు లేదా వెదురు కర్రలతో ఊతమిచ్చిపైన పలుచని పాలిథీన్ షీట్ లేదా ఖాళీ యూరియా బస్తాలతో తయారు చేసిన పట్టాలతో సాయంత్రం పూట కప్పి వుంచి మరుసటి రోజు ఉదయాన్నే తీసివేయాలి.
    - రాత్రి వేళల్లో నారుమడిలో నీరు నిండుగా ఉంచి తెల్లవారుజామున తీసివేసి కొత్తనీరు పెట్టాలి.
    - 10-12 రోజుల దశలో నారు ఆరోగ్యంగా పెరగడానికి పైపాటుగా 1 కిలో యూరియాకి 2గ్రా. కార్బెండాజిమ్ + మ్యాంకోజెబ్ మిశ్రమ మందును కలిపి వేసుకోవాలి.

- 2క్వింటాల బాగా చివికిన కోళ్ళు లేదా గొర్రెల ఎరువును 200 చదరపు మీటరు విస్తీర్ణం గల నారుమడికి ఆఖరి దుక్కిలో మరియు 1కిలో నత్రజని, 1కిలో భాస్వరం మరియు 1కిలో పొటాషియంలను ఇచ్చే రసాయనిక ఎరువులను విత్తే సమయంలో వేయవలెను.

- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో జింక్ దాతువు లోపం ఆశించుటకు అనుకూలం. నివారణకు 2గ్రా. జింక్ సల్ఫేట్ మందును లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.**
- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో కాండం కుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 1.0 మి.లీ ప్రోపికొనజోల్ లేదా 2.0 మి.లీ హెక్సాకొనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- వరి ప్రధాన పొలంలో కాండం తొలుచు పురుగు ఉదృతి తగ్గించుకోవడానికి, వరి నారుమళ్ళలో కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలను 200 చ.మీ. నారు మడికి (5 సెంట్లకు) ఒక కిలో చొప్పున నారు పీకడానికి వారం రోజుల ముందు చల్లుకోవాలి. ముందు నివారణ చర్యలలో భాగంగా వరి నాటిన 15రోజులకు ఎకరానికి 10కిలోల కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ప్రధాన పొలంలో చల్లుకోవడం ద్వారా కాండం తొలుచు పురుగుతో పాటు ఉల్లికోడును కూడా నివారించవచ్చు .

## మొక్కజొన్న

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో చలి ప్రభావం వలన మొక్కజోన్నలో భాస్వరం లభ్యంగాక పోవడం వలన ఆకులు ఊదారంగులోకి మారును. భాస్వరంలోప లక్షణాలు గమనించినట్లైతే నివారణకు 10 గ్రా. 19-19-19 లేదా డి.ఎ.పి మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మొక్కజొన్నలో కత్తెర పురుగు గమనించడమైనది. నివారణకు
  - 0.4 మి.లీ. క్లోరంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. స్పైనటోరం మందును లీటరు నీటికి కలిపి ఆకు సుడుల లోపల తడిచేలా పిచికారి చేయాలి.
  - మోకాలు ఎత్తుదశలో ఉన్న పైరులో ఒక కిలో సున్నం మరియు 9 కిలోల ఇసుకను కలిపి మొక్క సుడులలో వేసి కత్తెర పురుగును నివారించుకోవలెను .

## జొన్న

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు జోన్నలో కత్తెర పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 0.4 మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్ లేదా 0.4గ్రా. ఇమామెక్టిన్ బెంజోయెట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## కంది

- ఆలస్యంగా విత్తిన కందిలో మారుక మచ్చల పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ లేదా 0.75 మి.లీ. నోవోల్యూరాన్ తో పాటు 1.0 మి.లీ. డైక్లోరోవాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## శనగ

- పంట శాకీయ దశ నుండి పూత దశలో ఉన్నది.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు శనగలో ఎండు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 3గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి మొక్కల మొదల్ల చుట్టూ పోయడంతో పాటు పైపాటుగా 13-0-45@5గ్రా. పోషకాలను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- భూమిలో తేమ తగ్గినప్పుడు లేదా బెట్ట పరిస్థితులలో పంట పూత మరియు కాయ దశలో రైజోక్టోనియా ఎండు తెగులు ఆశించడానికి అనుకూలం. అక్కడక్కడ కొన్ని ప్రాంతాలలో ఈ తెగులు గమనించడమైనది. నివారణకు, అవకాశం ఉన్న చోట తేలికపాటి తడి ఇవ్వవలెను.

## వేరుశనగ

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వేరుశనగలో వేరుశనగలో టిక్కాఆకుమచ్చ తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 1.0 మి.లీ. టేబ్యుకోనజోల్ లేదా 2 గ్రా. క్లోరోథాలోనిల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వేరుశనగలో మొవ్వుకుళ్ళు వైరస్ తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 0.5 గ్రా. థయోమిథాక్సిమ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## కుసుమ

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు నవంబర్ మాసంలో విత్తుకున్న కుసుమ పంటలో పేనుబంక ఆశించుటకు అనుకూలం. నివారణకు, 0.2గ్రా. ఎసిటామిప్రిడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## పెసర మరియు మినుము

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పెసర మరియు మినుము పంటలో బూడిద తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 0.5 గ్రా. మైక్లోబుటానిల్ లేదా 1 గ్రా. కార్బండజిమ్ మందును లీటరు నీటికి కలిపి 10-15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.
- పెసర మరియు మినిములో పల్లాకు తెగులు గమనించడమైనది. ఒకవేళ తెగులు కొన్ని మొక్కలకు మాత్రమే సోకినట్లయితే తెగులు సోకిన మొక్కలను పొలం నుండి పీకి కాల్చి వేయవలెను.
    - ఎకరాకి 10 పసుపు రంగు జిగురు అట్టలను అమర్చి తెల్లదోమ ఉదృతిని నివారించవలెను.
    - పల్లాకు తెగులు ఉదృతి తక్కువగా ఉన్నప్పుడు 5 మి.లీ. వేపనూనె, తెగులు ఉదృతి పెరిగి వ్యాప్తి చెందకుండా నివారించడానికి 0.2గ్రా. ఎసిటామిప్రిడ్ లేదా 1.5గ్రా. డైఫెన్ థైయూరాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## రబీ ఆముదము

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో ఆముదములో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది. నివారణకు 0.2 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 1 మి.లీ. నోవాల్యూరాన్ లేదా 2 మి.లీ. ప్రోఫెనోఫాస్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

## మిరప

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మిరపలో నల్లతామర పురుగులు (త్రిప్స్ పర్విస్పైనస్) పూతకు ఆశించుటకు అనుకూలం. నివారణకు, నీలం రంగు జిగురు అట్టలు ఎకరానికి 20 చొప్పున అమర్చుకోవాలి. 5గ్రా. బవేరియా బస్సియానా లేదా 0.9మి.లీ. స్పైనటోరియం మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మిరపలో తామర పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 1.5 గ్రా. ఎసిఫేట్ లేదా 2 మి.లీ. ఫిప్రోనిల్ లేదా 0.3 గ్రా. థయోమిథాక్సిం లేదా 1 గ్రా. డైఫెన్ థయురాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- **మిరపలో బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు గమనించడమైనది. నివారణకు, 3గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ + 0.1గ్రా. స్ట్రెప్టోసైక్లిన్ మందును లీటరు నీటికి 10-15రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.**
- మిరపలో కొమ్మ ఎండు మరియు కాయకుళ్ళు తెగులు గమనించినట్లయితే, నివారణకు 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా 1 మి.లీ. ప్రోపికోనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మిరపలో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది, నివారణకు 1.25 మి.లీ. నోవాల్యూరాన్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మిరపలో తెల్ల నల్లి ఆశించుటకు అనుకూలం. నివారణకు, 0.4గ్రా. ఎమమేక్టిన్ బెంజోఏట్ లేదా 1.5గ్రా. డైఫెన్ థయూరాన్ లేదా 1మి.లీ. స్పైరోమేసిఫెన్ లేదా 0.34మి.లీ. ఫెన్ ప్రోపాత్రిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మిరపలో కోయినోఫోర కొమ్మకుళ్ళు తెగులు గమనించడమైనది. నివారణకు, 3 గ్రా. పైరాక్లోస్ట్రోబిన్ + మెటిరామ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## టమాట

- **టమాటలో ఆకుమాడు తెగులు గమనించడమైనది. నివారణకు 3 గ్రా. మాంకోజేబ్ లేదా 1 మిలీ. ప్రోపికొనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- టమాటలో పొగాకు శనగ పచ్చ పురుగు మరియు సూది పురుగుల నివారణకు
  - ఉధృతిని గమనించడానికి ఎకరాకు 10 చొప్పున లింగాకర్షకబుట్టలు అమర్చుకోవాలి.

- అజాడిరక్టిన్ (వేపనూనె) 10000 పి.పి.ఎం 2-3 మి.లీ. మందును లీటరు నీటికి కలిపి 10 రోజులకు ఒకసారి పిచికారి చేయాలి.
- ఈ పురుగుల ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు 1.5 మి.లీ. నోవాల్యూరాన్ లేదా 0.4 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా 0.25 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రానిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు టమాటలో పచ్చదోమ మరియు తామర పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 2.0మి.లీ. ఫిప్రోనిల్ లేదా 1.5గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

వంగ

- వంగలో రసం పీల్చే పురుగుల నివారణకు, 5 మి.లీ. వేపనూనె లీటరు నీటికి కలిపి ప్రధాన పొలంలో పిచికారి చేయాలి.
- వంగలో కొమ్మ మరియు కాయతొలుచు పురుగు నివారణకు ఎకరానికి 10-15 లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. తలలను త్రుంచి 10000 పి.పి.యమ్ వేపనూనెను 3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే 0.25 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.4 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్.

మామిడి

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మామిడిలో తేనెమంచు పురుగు మరియు బూడిద తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు,
  - తోట చుట్టూ కలుపు మొక్కలు లేకుండా చూసుకోవాలి.
  - ఎకరాకి 40 పసుపు రంగు జిగురు అట్టలు అమర్చుకోవాలి.
  - పూమొగ్గ దశలో ఒకసారి ఇమిడాక్లోప్రిడ్ @ 0.3మి.లీ. + అజాడిరిక్టిన్ 1500పి.పి.యం @ 5మి.లీ. + హెక్సాకోనజోల్ @ 2మి.లీ. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.
- మామిడిలో పూత బాగా రావడానికి చేయవల్సిన యాజమాన్య పద్ధతులు.
  - మోనో పొటసియం ఫోస్ఫేట్ (00-52-34)@ 5 గ్రా.+ ఫార్ములా -4 @ 2గ్రా + ప్లానోఫిక్స్ @ 0.1మి.లీ. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.
  - పూత అంతా ఒకేసారి వచ్చాకే నీటి తడులు ఇవ్వాలి
  - పర పరగా సంపర్కం జరిగేటప్పుడు పురుగు మందులు వాడకూడదు.

చెరకు

- చెరకులో పీక పురుగు గమనించడమైనది. నివారణకు,

- 2.5మి.లీ. క్లోరిపైరిఫాస్ లేదా 0.75మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ట్రైకోగ్రామా ఖిలోనిస్ గ్రుడ్డు పరాన్నజీవిని ఎకరాకు 20,000 చొప్పున చెరకు నాటిన 30 రోజుల వ్యవధిలో 4 సార్లు విడుదల చేయాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

# PROFESSOR JAYASHANKAR TELANGANA AGRICULTURAL UNIVERSITY

Agro Climate Research Centre (ACRC),
Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.

Bulletin No. XXXVI/01/2025

## WEATHER BASED AGROMET ADVISORIES
## FOR TELANGANA STATE

FROM DATE: 04.01.2025(Saturday) TO 08.01.2025 (Wednesday)

Grameen Krishi Mausam Seva (GKMS Project)

INDIA METEOROLOGICAL DEPARTMENT, NEW DELHI.

Weather details of past 3 days:

During last three days, dry weather prevailed over different parts of the State. The maximum and minimum temperatures ranged between 28°C to 34°C and 10°C to 20°C respectively.

Weather forecast for the next 5 days (Based on today's forecast at 1300 hrs):

As per the forecast received from Meteorological Centre, Hyderabad, dry weather may prevail over different parts of the state during next five days. The maximum and minimum temperatures are likely to range between 28°C to 32°C and 08°C to 18°C respectively.

## Weather based Agromet Advisories

- Recommended to apply 20 kg of Zinc Sulphate per acre rice mono cropping area either after every three season of Rice or during Yasangi (Rabi).
- Advised to remove the cotton crop in the month of December and take up the sowing of either Sesamum or Sunflower or Maize or Vegetable under assured irrigation.
- Make the cotton stalks into small pieces by using cotton Shredder.
- Apply Phosphatic fertilizers as basal only. For oil seeds apply phosphorus in the form of single super phosphate as it contains calcium and sulphur in addition to the phosphorus which helps to increase the seed weight and oil content.

**Paddy**

- Most of the places in the State experienced less than 15°C. Prevailing low temperatures may cause cold injury in rice nurseries. To overcome cold injury and for better nursery growth, adopt the following measures.
  - Cover the nursery beds with polythene sheets or empty urea bags erected with iron rods or bamboo sticks during night and remove in the morning.
  - For better nursery growth, apply 1 kg urea along with Carbendazim + Mancozeb @ 2 g at 10-12 days after sowing.
  - Let out the water from the nursery bed in the morning followed by irrigate the nursery bed with fresh water.
  - Apply well decomposed poultry / sheep manure @ 2 Quintals at the time of land preparation and apply 1 kg Nitrogen 2 kg Phosphorus and 1 kg Potassium per 200 Sq Mtrs area at the time of sowing.
- Prevailing weather conditions are congenial for the incidence of Zinc Deficiency in Rice. To control, spray Zinc Sulphate @ 2 g per liter of water twice at weekly interval.
- Prevailing weather conditions are congenial for the incidence of Stem Rot disease in Rice. To control spray Propiconazole @ 1 ml or Hexaconazole @ 2 ml per liter of water.
- In view of incidence of stem borer in rice main field, apply Carbofuran 3G @ 1 kg/200 sq.m (5 cents) to rice nurseries one week before pulling nursery. As a preventive measure advised to apply 10 kg of Carbofuran 3G granules at 15 days after transplanting in the main field to control Stem Borer and Gall Midge.

**Maize**

- Prevailing low night temperatures reduces the availability of Phosphorus and leads to turning of leaves in to purple colour in Maize. If phosphorus deficiency symptoms observed spray 19-19-19 or DAP @ 10 g per liter of water.
- Incidence of Fall Army Worm is observed in maize.

- To control spray Chlorantriniliprole @ 0.4 ml or Spinotorum @ 0.5 ml per liter of water inside the whorls.
- Farmers are advised to apply mixture of Sunnam (Calcium) + Sand (1:9 ratio) in the whorls of maize plant at knee high stage to control the Fall Army Worm.

**Sorghum**

- Prevailing weather conditions are congenial for the incidence of Fall Army Worm in Sorghum vegetative stage. To control, spray Chlorantriniliprole @ 0.4 ml or Emamectin Benzoate @ 0.4g per liter of water.

**Redgram**

- Prevailing weather conditions are congenial for the incidence of Maruca in late sown Redgram. To control, Spray Chlorpyriphos @ 2.5 ml or Novaluron @ 0.75 ml along with Dichlorvos @ 1.0 ml per litre of water.

**Bengalgram**

- Crop is from vegetative to flowering stage.
- Prevailing weather conditions are congenial for the incidence of Wilt in Bengalgram. To control, soil drench with Copper-Oxy-Chloride @ 3g per liter of water and spraying of 13-0-45 @ 5g per liter of water.
- Incidence of Rizoctonia root rot may observe under moisture stress conditions. In some places incidence was noticed. To control give light irrigation if water is available.

**Groundnut**

- Prevailing weather conditions are congenial for the incidence of Tikka Leafspot in groundnut. To control, spray Tebuconazole @ 1.0 ml or Chlorthalonil @ 2.0 g per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Bud Necrosis in groundnut. To control, spray Thiamethoxam @ 0.5 g per liter of water.

**Safflower**

- Prevailing weather conditions are congenial for the incidence of Aphids in November sown crop. To control spray Acetamiprid @ 0.2g per liter of water.

**Greengram and Blackgram**

- Prevailing weather conditions are congenial for the incidence of Powdery Mildew in Greengram and Blackgram. To control, spray Myclobutanil @ 0.5g or Carbendazim @ 1 g per liter of water twice at 10-15 days interval.
- Incidence of Yellow Vein Mosaic Virus is noticed. If few plants affected then advised to up root the affected plants.
    - Install 10 yellow sticky traps per acre.
    - Initially advised to spray Neem oil @ 5ml per liter of water.
    - To control further spread advised to spray Acetamiprid @ 0.2 g or Diafenthiuron @ 1.5 g per litre of water to control the insect vector.

**Rabi Castor**

- Prevailing weather conditions are congenial for the incidence of Spodoptera in Rabi Castor. To control, spray Flubendiamide @ 0.2 ml or Novaluron @ 1 ml or Profenophos @ 2 ml per liter of water.

**Chillies**

- Prevailing weather conditions are congenial for the incidence of Black Thrips in Chillies at flowering stage. Install 20 blue colored sticky traps per acre to capture these insects. To control spray Beauveria Bassiana 5g or Spinotorum @ 0.9ml per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Thrips in Chillies. To control, spray Acephate @ 1.5g or Fipronil @ 2 ml or Thiamethoxam @ 0.3g or Diafenthiuron @ 1 g per liter of water.
- Incidence of Bacterial Leaf Spot disease is noticed in Chillies. To control, spray Copper-Oxy-Chloride @ 3g + Streptocycline @ 0.1 g per liter of water twice at 10-15 days interval.
- Prevailing weather conditions are congenial for the occurrence of the following pests and diseases in Chillies.
- To control Dieback and Fruit Rot in Chillies, spray Copper-Oxy-Chloride @ 3 g or Mancozeb @ 2.5g or Propiconazole @ 1 ml per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Mites in Chillies. To control, spray Emamectin Benzoate @ 0.4g or Diafenthiuron @ 1.5 g Spiromesifen @ 1 ml or Fenpropathrin @ 0.34 ml per liter of water.
- To control Coneophora Twig Blight in Chillies, spray Pyraclostrobin + Metiram @ 3 g per liter of water.

**Tomato**

- Incidence of Early Blight is noticed. To control, spray Mancozeb @ 3 g or Propiconazole @ 1ml per liter of water.
- Prevailing weather conditions are congenial for the occurrence of Helicoverpa and Pin Worm in Tomato. To control,
  - Arrange 10 pheromone traps per acre to monitor the incidence
  - As a preventive measure during initial stage spray Azadirachtin 10000 PPM @ 3 ml per liter of water.
  - If incidence is more spray Novaluron @ 1.5 ml or Emamectin Benzoate @ 0.4g or Flubendiamide @ 0.25 ml or Chlorantriniliprole @ 0.3 ml per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Jassids and Thrips in Tomato. To control, spray Fipronil @ 2ml or Acephate @ 1.5 g per liter of water.

**Brinjal**

- Prevailing weather conditions are congenial for the occurrence of sucking pests in brinjal. To control spray Neem oil @ 5 ml per liter of water in the main field.
- To control the incidence of shoot and fruit borer install 08-10 pheromone traps per acre followed by spraying of Neem Oil 10000 PPM @ 3 ml per liter of water as prevent measure. Pinching of shoot tips is also advised. If incidence is more spray Flubendiamide @ 0.25 ml or Emamectin Benzoate @ 0.4 g.

**Mango**

- Prevailing weather conditions are congenial for the incidence of Hoppers and Powdery Mildew in Mango. To control,
  - Remove the weeds and keep the orchards clean
  - Install 40 yellower sticky traps per acre

- Spray Imidachloprid @ 0.3 ml + Azadirachtin 1500 PPM @ 5ml + Hexaconazole @ 2 ml per liter of water at flowering stage.

- Management practice for better flowering in Mango.
  - Spray Mono Potassium Phosphate (00-52-34) @ 5 g + Formula - 4 @ 2 g + Planofix @ 0.1 ml per liter of water.
  - Irrigate the orchard until synchronous flowering.
  - Avoid pesticide spray during pollination.

**Sugarcane**

- Incidence of early shoot borer is noticed in Sugarcane. To control,
  - Spray Chlorpyriphos @ 2.5ml or Chlorantriniliprole @ 0.75ml per liter of water.
  - Release parasitic complex Trichogramma Chelonis @ 20,000 per acre 4 times at 30 days interval after transplanting.

Principal Scientist (Agro) & Head